# యుగముల దైవీక ప్రణాళిక

## (మొదటి ప్రపంచము)

### పాఠము-4



బైబిలులోని

అత్యున్నతమైన సత్యములు

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

# బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

## పాఠము - 4

# యుగముల దైవీక ప్రణాళిక
### (మొదటి ప్రపంచము)

**ముఖ్య గమనిక:** **ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబిలు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.**

ఈ పాఠనములోని వేద వాక్యములు చాల మట్టుకు చట్ట పూర్వకముగా ప్రచురణ చేయబడిన "కింగ్ జెమ్స్ వెర్షన్" (**Authorized KJV**) మరియు బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా వారు ప్రచురించిన(**BSI Telugu Version**) బైబిల్ గ్రంథము నుండి ఉన్నది ఉన్నట్లుగా వ్రాయబడియున్నది.

మనము లోకమును దాని స్థితిని మరియు వ్యవహారములను గూర్చి చూచినపుడు **జీవితము గూర్చిన ఉద్దేశ్యము** ఏమి అని తలంచుచు ఆశ్చర్యపడెదము.



మానవ జాతి కొరకు ఏదైనా ప్రణాళిక ఉన్నదా?
ఈ ప్రపంచం ఎటు వెళ్తుచున్నది?

ప్రతి **దేశనికి** ప్రణాళకలు ఉన్నాయని మనకు తెలుసు –
భారతదేశానికి పంచ వర్ణ ప్రణాళిక ఉన్నది !

ప్రతి **కార్పొరేట్ సంస్థలకు, కుటుంబమునకు, వ్యక్తిగత మనుష్యులకు** కూడ ఒకొక్క ప్రణాళిక కలదుమరియు వారి జీవితం ఆ ప్రణాళిక ప్రకారం సాగుతూ ఉంటుంది.

ఈ రోజు మన మనసులో ఒక ప్రశ్న రావచ్చు-

**సర్వశక్తిగల దేవునికొక నిరంతరమైన ప్రణాళిక ఉన్నదా?**

**ఉన్నదన్నట్లయితే, ప్రస్తుత మన జీవితము ఆ ప్రణాళిక ప్రకారమే సాగుతుందా?**

ఔను నిజమే, దేవునికి నిరంతరమైన ప్రణాళిక ఉన్నది,జీవితములు దాని ప్రకారమే సాగుతుంది !! దేవుని గూర్చి క్రింది వాక్యము ద్వారా తెలుసుకుందాం-

**1 కొరింథీ, 14:33**

**"అలాగే పరిశుద్ధుల సంఘములన్నిటిలో దేవుడు సమాధానమునకు కర్తనే గాని అల్లరికి(confusion) కర్త కాడు."**

కాబట్టి, మన దేవుడు క్రమమునకు దేవుడైయున్నాడు. ఆయనకొక ప్రణాళిక వున్నది. ఆ ప్రణాళికను ఒక **"దర్శనముగా"** పిలుచుచున్నాడు.


దానిని గూర్చి మనము క్రింది వాక్యములో చదువుచున్నాము.

**హబక్కూకు 2:2**

**"యెహోవా నాకీలాగు సెలవిచ్చెను చదువువాడు పరుగెత్తుచు చదువ వీలగునట్లు నీవు ఆ దర్శన విషయమును పలకమీద స్పష్టముగా వ్రాయుము."**

ఔను, దేవుడు హబక్కూకు ప్రవక్త ద్వారా ఇల చెప్పుచున్నడు-

**"ఆ దర్శన విషయమును పలకమీద స్పష్టముగా వ్రాయుము."**




**యుగముల దైవీక ప్రణాళిక చిత్రపటము**

ఆ ప్రవచనము ఇంచుమించు 2000 సంవత్సరములైన తరువాత **నిర్ణీత కాలము** వచ్చినప్పుడు జరిగెను మరియు ఇప్పుడు దేవుని **"దర్శనము"**గా పిలువబడు ఆ ప్రవచనము యొక్క చిత్రపటము ఇవ్వబడియున్నది-

యుగముల దైవీక ప్రణాళిక చిత్రపటము దేవుని యొక్క ఈ **"దైవిక ప్రణాళిక"** బైబిలు నందు ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు దాచబడియున్నది మరియు అది **"కొంత ఇచ్చట కొంత అచ్చట"** వ్రాయబడియున్నది.

అయితే దేవుడు సరియైన సమయము వచ్చినప్పుడు ఆ ప్రణాళికను **"చిత్రపటము" లేదా "పలక"** మీద స్పష్టముగా వ్రాయించుటకు తీర్మానించుకొనెను.

**"అయితే మనము ఈ చిత్రపటమును మునుపెక్కడ చూడలేదు, చూచినా అర్థము కాలేదు అని తలంచవచ్చును" !!**

ఎవరైన ఒకసారి బిల్డింగ్ ఇంజనీరు లేదా భవననిర్మాణవేతల కార్యాలయమునకు వెళ్లినప్పుడు అక్కడ అనేక **ప్రణాళికలు మరియు నమూనా చిత్రపటములు** చూడగలము, దానిని చూడగానే మనకేమి అర్థము కాదు గాని వారే స్వయముగా **వివరించి** చెప్పినప్పుడే అర్థమౌతుంది.



అలాగే ఈ దైవీక ప్రణాళికగల చిత్రపటమును చిత్రించిన గొప్ప ఇంజనీరైన దేవుడు,

దేవుడే స్వయముగా వివరించినప్పుడే మనకు అర్థమౌతుంది.

ఈ చిత్రపటములోని విషయములను ఒక క్రమ పథతిలో పరిపూర్ణముగా నేర్చుకొనుటకు కనీసము ఒక సంవత్సర కాలము అవసరమౌతుంది.

మనము దేవుని ప్రణాళికలోని ఒక్కొక్క విశేషాంశమును వివరంగా అధ్యయనం చేస్తున్నప్పుడు చాలా నెమ్మదిగా అర్థంచేసుకోవాలి.



నేడు, మనము చిత్రపటములోని **A, B** మరియు **C** అను గురుతులను గూర్చి మాత్రమే తెలుసుకుందాం, అనగా అది

**1.మొదటి ప్రపంచము లేదా లోకము**

**2.రెండవ ప్రపంచము లేదా లోకము**

**3.మూడవ ప్రపంచము లేదా లోకము**

ఈ మూడు లోకమును గూర్చి మనము క్రింది వాక్యమునందు చదువుదాం-

## 2 పేతురు 3:5-7,13

**"ఏలయనగా, పూర్వము నుండి ఆకాశముండెననియు, నీళ్లలో నుండియు, నీళ్లవలనను సమకూర్చబడిన భూమియు దేవుని వాక్యమువలన కలిగెననియు వారు బుద్ధిపూర్వకముగా మరతురు. ఆ నీళ్లవలన అప్పుడున్న లోకము నీటివరదలో మునిగి నశించెను. అయితే ఇప్పుడున్న ఆకాశమును భూమియు భక్తిహీనుల తీర్పును నాశనమును జరుగుదినము వరకు అగ్నికొరకు నిలువచేయబడినవై అదే వాక్యము వలన భద్రము చేయబడియున్నవి."**

**13వ వచనము** - **"అయినను మనమాయన వాగ్దానమును బట్టి క్రొత్త ఆకాశముల కొరకును, క్రొత్త భూమి కొరకును కనిపెట్టుచున్నాము వాటియందు నీతి నివసించును."**



**ఇక్కడ "లోకము" అనగానేమి?**

ఇక్కడ అపో. పేతురు జలప్రళయమునకు ముందు వుండిన..."**అప్పుడున్న లోకమును**" గూర్చియు, "**ఇప్పుడున్న దుష్ట లోకమును**" గూర్చియు..."**మనమాయన వాగ్దానమును బట్టి కనిపెట్టుచున్న**"... "**క్రొత్త లోకము**" నందు నీతి నివసించునను దానిని గూర్చియు...చెప్పుచున్నాడు.

ఇక్కడ **ఒక్కొక్క లోకమునకు "ఒక ఆకాశము మరియు భూమి"** వున్నట్లు చెప్పబడుచున్నది.

# 5

## దీనికర్థమేమి?

## 2 కొరింథీ. 12:1-4

"అతిశయపడుట నాకు తగదు గాని అతిశయపడవలసివచ్చినది. ప్రభువు దర్శనములను గూర్చియు ప్రత్యక్షతలను గూర్చియు చెప్పుదును. క్రీస్తునందున్న యొక మనుష్యుని నేనెరుగుదును, అతడు పదునాలుగు సంవత్సరముల క్రిందట మూడవ ఆకాశమునకు కొనిపోబడెనుబీ అతడు శరీరముతో కొనిపోబడెనో శరీరము లేక కొనిపోబడెనో నేనెరుగను, శరిరములేక కొనిపోబడెనో నేనెరుగను, అది దేవునికే తెలియును. అట్టి మనుష్యుని నేనెరుగుదును. అతడు పరదైసులోనికి కొనిపోబడి, వచింప శక్యము కాని మాటలు వినెనుబీ ఆ మాటలు మనుష్యుడు పలుకకుడదు. అతడు శరీరముతో కొనిపోబడెనో శరిరములేక కొనిపోబడెనో నేనెరుగను, అది దేవునకే తెలియును. "



ఇక్కడ అపొ. పౌలు "క్రీస్తునందున్న ఒక మనుష్యుని" నేనెరుగుదుననియు, అతను తన "దర్శనమందు" "మూడవ ఆకాశమునకు కొనిపోబడెననియు", "పరదైసులోని (Paradise) కొనిపోబడెననియు", మరియు అక్కడి మాటలను లేదా విషయములను "పలుకకూడదని" చేప్పుచున్నడు.

## ఇక్కడ చెప్పబడిన "మూడవ ఆకాశము" అనగా నేమి?

## "మొదటి" ఆకాశము మరియు "రెండవ" ఆకాశము ఎక్కడున్నది?

దీనిని గూర్చి అర్థం చేసుకొనుటకు తెలుగు బైబిలు నందు "పరలోకము లేదా ఆకాశము" అని తర్జుమా చేసిన పదమునకు బదులుగా ఆంగ్ల బైబిలులో **"Heaven"** అని తర్జుమాచేయబడిన దానిని గూర్చి తెలుసుకోవలెను.



అయితే ఈ పదమునకు మూడు విధములైన అర్థములు కలవు, చదువుదాం–

## 1. ఆకాశము

ఆకాశమునకు అర్థము, దేవుని యొక్క నివాసస్థలమైన పరలోకము.

**ప్రసంగి 5:2**

**“నీవు దేవుని సన్నిధిని అనాలోచనగా పలుకుటకు నీ హృదయమును త్వరపడనియ్యక నీ నోటిని కాచు కొమ్ము దేవుడు ఆకాశమందున్నాడు నీవు భూమిమీద ఉన్నావు, కావున నీ మాటలు కొద్దిగా ఉండవలెను.”**





## 2. ఆకాశము

ఆకాశమునకు అర్ధము, సూర్య, చంద్ర మరియు నక్షత్రములను కలిగియున్న ఆకాశమండలము.

**కీర్తనలు 19:1**

**“ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్న. “**



# 3. ఆకాశము

ఇక్కడ ఆకాశము యొక్క మూడవ అర్థము అనేకులకు తెలియదు మరియు బైబిలు నందు **విస్తృతంగా ఉపయోగించబడింది.** మనమిప్పుడు దీనిని గూర్చి ముఖ్యమైన విషయమును తెలుసుకొనవలసియున్నది.

**Matthew 24:35**

**"Heaven and earth shall pass away , but my words shall not pass away."**

**"ఆకాశమును భూమియు గతించును గాని నా మాటలు ఏ మాత్రమును గతింపవు."**

ఇక్కడ యేసు ప్రభువు, **"గతించిపోయే"** ఆకాశమును, భూమిని గూర్చి చెప్పుచున్నాడు.



**ఇక్కడ ఏ ఆకాశమును భూమియు గతించిపోవును? అలా ఎందుకు గతించును?**

**దేవుని నివాస స్థలమైన ఆకాశము లేదా పరలోకము(HEAVEN) గతించుపోవునా?**

**ఖచ్చితముగా గతించిపోదు !**

అలాగైతే, ఇక్కడ ఏ **"ఆకాశమును భూమియు"** గతించిపోవును?

ఇక్కడ చెప్పబడిన "ఆకాశము మరియు భూమి" యొక్క అర్థమేమి?

**కంటికి ప్రత్యక్షముగా కనిపించుచున్న** ఈ ఆకాశమును భూమియు గతించిపోవునా?



ఈ ప్రశ్నలకు జవాబును క్రింది చదివి తెలుసుకొందాం-

**ప్రసంగి 1:4**

**"తరము వెంబడి తరము గతించిపోవుచున్నది, భూమియొకటే యెల్లప్పుడును నిలుచునది."**

ఔను, ఇక్కడ భూమియొక్కటే "యెల్లప్పుడును నిలుచునని" వ్రాయబడియున్నది.

**. అది ఎన్నటికిని గతించిపోదు.**

మరల ఈ విషయమును క్రింది వాక్యము ద్వారా చదువుకుందాం–

**కీర్తనలు 104:5**

**"భూమి యెన్నటికిని కదలకుండునట్లు ఆయన దానిని పునాదుల మీద స్థిరపరచెను."**

ఔను, **ఎన్నటికిని కదలకుండునట్లు** దేవుడు భూమికి పునాదులు వేసెను !!


ఔను, భూమిని కదలించుట, **నశింపజేయుట అసాధ్యము** !!

దీనిని గూర్చి మరల ఇంకొక వాక్యములో చదువుదాం–

**యెషయా 45:18**

**"ఆకాశములకు సృష్టికర్తయగు యెహోవాయే దేవుడు, ఆయన భూమిని కలుగజేసి దాని సిద్ధపరచి స్థిరపరచెను, నిరాకారముగానుండునట్లు ఆయన దానిని సృజింప లేదు, నివాసస్థలమగునట్లుగా దాని సృజించెను. ఆయన సెలవిచ్చునదేమనగా...యెహోవాను నేనే, మరి ఏ దేవుడును లేదు. "**

ఎన్నటికి భూమి నివాస యోగ్యముగా ఉండుటకు మాత్రమే కాదు కాని **శూన్యముగా కూడా ఉండకుండునట్లు** భూమిపై మనుష్యులందరు ఎల్లప్పుడు "నివసించుటకు" దేవుడు సృష్టించెను. ఈ నిజమును బైబిలులో చాలా స్పష్టముగా చదువుకొనుచున్నాము.



**అలాగైతే, ఏ ఆకాశమును, భూమియు గతించిపోయెను?**



**2 తిమోతి 2:15వ వచనములో చదువుకొనిన విధముగా... "సత్యవాక్యమును సరిగా ఉపదేశించువానిగాను..జాగ్రత్తపడుము" లేదా "ఉపయోగించబడిన భాషను సరియైన రీతిలో అర్థము చేసుకొనవలెను".**

**మత్తయి 24:35వ వచనములో ప్రస్తావించబడినది –ప్రత్యక్షభాషలో ప్రస్తావించబడక, చిహ్నముల ద్వారా సూచన ప్రాయంగా వ్రాయబడియుండుట మొదట మనము గ్రహించవలెను.**

సూచన భాషలో ఆకాశము (**HEAVEN**) అనగానేమి?
క్రింది వాక్యములో చదువుకొందాం-

**ఎఫె. 2:2**

**"మీరు వాటిని చేయుచు, వాయుమండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, యీ ప్రపంచపు ధర్మము చొప్పున మునుపు నడుచుకొంటిరి."**



ఔను, **"వాయుమండల సంబధమైన అధిపతి"** అనగా **సాతాను** మరియు భూమిపై అతని **ప్రస్తుతపు అదృశ్య ప్రభుత్వాన్ని** సూచిస్తున్నది.

కాబటి, సూచనభాషలో ఆకాశము(**HEAVEN**) అనగా,

**భూసంబంధిత వ్యవహారములలో అదృశ్యమైన ఆత్మీయ పరిపాలనకు సూచన.**

ఇదియే "ఆకాశము(**HEAVEN**)" అనే మాటకు అతి ముఖ్యమైన మూడవ ఆత్మీయార్థము.

అలాగైతే సూచన భాషలో **భూమి** యొక్క అర్థమేమి?
జవాబు, క్రింది వాక్యమును చదివి తెలుసుకుందాం-

## యెషయా 24: 1-3, 19, 20

“అలకించుడి, యెహోవా దేశమును వట్టిదిగా చేయుచున్నాడు ఆయన దాని పాడుగా చేసి కల్లోలపరచుచున్నాడు దాని నివాసులను చెదరగొట్టుచున్నాడు ప్రజలకు కలిగినట్లు యాజకులకు కలుగును, దాసులకు కలిగినట్లు యజమానులకు కలుగును, దాసీలకు కలిగినట్లు యజమానురాండ్రలకు కలుగును, కొనువారికి కలిగినట్లు అమ్మువారికి కలుగును, అప్పిచ్చువారికి కలిగినట్లు అప్పు పుచ్చుకొనువారికి కలుగును. వడ్డికిచ్చువారికి కలిగినట్లు వడ్డికి తీసుకొనువారికి కలుగును, దేశము కేవలము వట్టిదిగా చేయబడును, అది కేవలము కొల్లసొమ్మగును, యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు.”

**19,20వ వచనము** –“భూమి బొత్తిగా బద్దలైపోవుచున్నది, భూమి కేవము తునకలైపోవుచున్నది, భూమి బహుగా దద్దరిల్లుచున్నది భూమి మత్తునివలె కేవలము తూలుచున్నది పాకవలె ఇటు అటు ఊగుచున్నది దాని అపరాధము దానిమీద భారముగా ఉన్నది అది పడి యికను లేవదు.”

ఔను, ఇక్కడ “భూమికి” ఆత్మీయార్థము **గ్రహము** కాదు కాని, అది **ఆత్మీయ పరిపాలనకు సంబంధించిన మానవ అమర్పులను** సూచించుచున్నది

**ఇలాగున, భూమి యొక్క సూచన భాష అర్థము కన్నులకు కనిపించే భూసంబంధ మానవపరిపాలన యగును.**

**ఇందులో 4 భాగాలు ఉన్నవి, చదువుదాం–**

| రాజకీయము లేదా ప్రభుత్వము | సమాజము | మతము | ఆర్థికము |
|---|---|---|---|
|  |  |  |  |

ఈ నాలుగు **మానవ** అమర్పులు కలసి “భూమి”ని సూచించుచున్నది.

అనగా ప్రస్తుతం, ఆదాము పాపములో పడిపోయినప్పటి నుండి **"భూమ్యాకాశము" దుష్ట దేవదూతలును** మరియు పడిపోయిన దేవదూతల యొక్క **సాధనము పతనమైన దుష్ట మనుష్యుల** యొక్క స్వాధీనములో ఉన్నది !

సాతాను పరిపాలించు ఈ భూమియు, ఆకాశమును గతించవలెను. మరియు ఆ స్థానము **"క్రొత్త భూమి" "క్రొత్త ఆకాశము" ద్వారా భర్తీ** చేయబడవలెను. ఈ విషయమును క్రింది వాక్యములో స్పష్టముగా చదువుదాం-

**ప్రకటన 21:1**

**"అంతట నేను క్రొత్త ఆకాశమును, క్రొత్త భూమిని చూచితిని, మొదటి ఆకాశమును మొదటి భూమియు గతించిపోయెను. సముద్రమును ఇకను లేదు."**



"క్రొత్త" ఆకాశము మరియు భూమి అనగానేమి?
దానిని గూర్చి క్రింది వాక్యములో చదువుదాం-

**యెషయా 65: 17**

**"ఇదిగో నేను క్రొత్త ఆకాశమును క్రొత్త భూమిని సృజించుచున్నాను మునుపటివి (భూమియు ఆకాశమును) మరువబడును జ్ఞాపకమునకు రావు."**

ఔను, ఇదియే క్రొత్త భూమి యొక్క అదృశ్యమైన **"ఆత్మీయ పరిపాలన"** మరియు కన్నులకు కనిపించె క్రొత్త **"మానవ పరిపాలన"** యగును.

ఇప్పుడున్న **"దుష్ట లోకము"** గతించిపోయిన **తర్వాత** క్రొత్త లోకము వచ్చుచున్నది,

**"వాటియందు నీతి నివసించును" (2 పేతురు 3:13)**

అలాగైతే ఆ **"క్రొత్త ఆకాశము"** మరియు **అదృశ్య ఆత్మీయ పరిపాలన** ఎలాగుండును?

దీనికి జవాబును క్రింది వాక్యములో చదువగలము-

**దానియేలు 7: 13, 14**

**"రాత్రి కలిగిన దర్శనమును నేనింక చూచుచుండగా, ఆకాశ మేఘారూఢుడై మనుష్యకుమారుని పోలిన యొకడు వచ్చి ఆ మహావృద్ధుడగువాని సన్నిధిని ప్రవేశించి, ఆయన సముఖమునకు తేబడెను, సకల జనులును రాష్ట్రములును ఆయా భాషలు మాటలాడువారును ఆయనను సేవించునట్లు ప్రభుత్వమును మహిమయు ఆధిపత్యమును ఆయనకీయబడెను. ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది. అదెన్నటికిని తొలగిపోదు: ఆయన రాజ్యము ఎప్పుడును లయముకాదు. "**

ఇక్కడ **"మనుష్యకుమారుని పోలిన యొకరికి"** భూమిలోని మనుష్యులందరిపై **"శాశ్వతమైన"** ప్రభుత్వమును మహిమయు ఆధిపత్యమును ఇయ్యబడుట చూస్తున్నాము.

ఔను! ఆ **"లోకము"** **"మనుష్యకుమారుడగు"** **యేసు ప్రభువు** పరిపాలన క్రింద వుండును.



వాస్తవనికి, ఈ విషయమును గూర్చి యేసు పిలాతుతో చెప్పియున్నాడు-

**యోహాను 8:36**

**"యేసు - నా రాజ్యము ఈ లోకసంబంధమైనది కాదు (రెండవ ప్రపంచము) అని చెపుచున్నాడు."**

అనేకులు ఈ విషయాములోని మర్మమును గ్రహించక తప్పిదముగా అర్థము చేసుకొనియున్నారు, మరియు వారు యేసుప్రభువు చెప్పినది **"పరలోక రాజ్యమును"** గూర్చి అని తలంచుచున్నారు.

అయితే అది పరలోకసంబంధమైన రాజ్యము గూర్చి కాదు గాని, ఆయనకు సొంతంకానున్న **"క్రొత్త ఆకాశము"** లేదా **భూమిపై మూడవ లోకపు "ఆత్మీయ పరిపాలనను"** సూచించుచున్నాడు.

మరియు క్రొత్త ఆకాశమునకు క్రొత్త భూమి కూడ ఉండవలెను, ఇక్కడ భూమి అనగా క్రొత్త **నాలుగు అమర్పులను** సూచించుచున్నదని ఇదివరకే చదువుకొనియున్నాము.

## క్రొత్త ప్రభుత్వము లేక రాజకీయ వ్యవస్థ

**మత్తయి 8:11**

**"అనేకులు తూర్పునుండియు పడమటనుండియు వచ్చి అబ్రాహాముతో కూడను, ఇస్సాకుతో కూడను, యాకోబుతో కూడను పరలోక రాజ్య మందు కూర్చుందురు."**

**ప్రజలందరు** వారి వద్దకు(పితరులు) ఎందుకు రావలెను?
ఎందుకనగా...వారు **మనుష్యులందరికి నాయకులుగా** ఉందురు,
దినినీ గూర్చి క్రింది వాక్యములో చదువగలము –

**కీర్తన 45: 16**

**"నీ పితరులకు ప్రతిగా నీకు కుమారులుందురు, భూమియందంతట నీవు వారిని అధికారులనుగా నియమించెదవు."**

వీరు "పూర్వకాలపు శ్రేష్ఠమైన వ్యక్తులుగా (**ANCIENT WORTHIES**)" లేద పితరులుగా పిలువబడెదరు.

అపొ.పౌలు విశ్వాస వీరుల పట్టికను **హెబ్రీయులు 11వ అధ్యాయములో** వివరముగా చెప్పుచున్నాడు

యేసుప్రభువు శరీరమందు వచ్చినప్పుడు వీరందరు ఆయనకు **"పితరులు లేదా పూర్వీకులు".**

**వీరందరు ఇప్పుడు మరియు అప్పుడు కూడా మరణించియుందురు !!**

అయితే తగిన సమయము వచ్చినప్పుడు **1 కొరింథీ 15:22**వ వచనము ప్రకారము <u>**“క్రీస్తునందు అందరును బ్రదికింపబడుదురు.”**</u>

**యోహాను 11:25**వ వచనము ప్రకారము, <u>**వారు చనిపోయినను యేసు ప్రభువు ద్వారా మరల బ్రదుకుదురు**</u>, కావున ఆయన **“రెండవ ఆదాము”** మరియు వీరందరు ఆయనకు కుమారులుగా ఉందురు.

వారికి ఇవ్వబడే బహుమతి ఏమనగా, భూమిలో ఉన్న సకలమునకు అనగా దేవుని రాజ్యములోని దేశముల యందు కన్నులకు కనిపించే **మానవ పాలకులకు “నాయకులిగా”** ఉండుదురు.

**దేవుని ప్రణాళిక ఎంతో అద్భుతంగా ఉంది !!**

**నిజముగా,** ఆ అద్భుతమైన దేవుని రాజ్యంలో భూమిపై కన్నులకు కనిపించే **పాలకులుగా** ఉండటానికి వీరు ఎంతో అనూకులమైన వారిగా ఉందురు.

## క్రొత్త మత వ్యవస్థ

నిజమైన దేవుని సార్వత్రిక జ్ఞానంతో **లోకమంతయు ఒకే మతముతో** నిండియుండును. చదువుదాం-

**జెకర్యా 14:9**

**“యెహోవా సర్వలోకమునకు రాజైయుండును, ఆ దినమున యెహోవా ఒక్కడే అనియు ఆయనకు పేరు ఒక్కటే అనియు తెలియబడును.”**

ఔను, దేవుని జ్ఞానములోను, అరాధించుటలోను **ఎలాంటి కలవరముండదు.**

## క్రొత్త సామాజిక వ్యవస్థ

**మానవులందరు** తమ హక్కులను, **అధికారములను సరి సమానముగా పొందుకొవాలి, ధనికులు( కొండలు )**...మరియు **పేదల( లోయలు )** మధ్యగల గొప్ప వ్యత్యాసము లేకుండా పోవును.

ఈ విషయమును క్రింది వాక్యములో చదువుకుందాం-

**యెషయా 40:4**

**"ప్రతి లోయను ఎత్తుచేయవలెను, ప్రతి పర్వతమును ప్రతి కొండను అణచవలెను వంకరివి చక్కగాను కరుకైనవి సమముగాను ఉండవలెను."**

## క్రొత్త ఆర్థిక వ్యవస్థ

**మూడవ లోకము** యొక్క క్రొత్త **అర్థిక** వ్యవస్థలో, తమ ప్రాథమిక అవసరతలగు ఆహారము, వస్త్రము, నివాసము విషయమై ఎలాంటి లోపముండదు.

**యెషయా 65:21**

**"జనులు ఇండ్లు కట్టుకొని వాటిలో కాపురముందురు, ద్రాక్షతోటలు నాటించుకొని వాటి ఫలము ననుభవింతురు."**

ఔను, అప్పుడు జనులు తమ **సొంత ఇళ్ళలో** కాపురముందురు, వారు అద్దె ఇళ్ళలో ఉండి కష్టపడవలసిన అవసరము లేదు.

వారి **చేతి ప్రయాసము** ఆశీర్వదించబడును.

నేడు అప్పుల పాలైన వ్యవసాయకూలీలు తమ కూలిని, పండించిన పంటను **అప్పుయిచ్చేవారికి,బ్యాంకులకు** వడ్డీకోసం, ఋణముగా చెల్లించవలసియున్నది, కాని రాబోయే కాలమున వారి వారి ప్రయాసము వారు వారే అనుభవింతురు !!

ఈ మూడవ ప్రపంచము **సదాకాలము అంతము లేకుండా** నిలిచియుండును.

**ఎఫెసీయులు 3:21**

**"..క్రీస్తుయేసు మూలముగా సంఘములో తరతరములు సదాకాలము మహిమకలుగును గాక ! ఆమేన్"**

ఈలాగున **లోక అంతము** అనగా నిర్ణీత కాలము మరియు దాని వ్యవస్థలు లేదా అమర్పుల యొక్క ముగింపును సూచించున్నది,

**ఆఖరిగా 2 కొరింథీ. 12:2వ** వాక్యములో చెప్పబడిన "మూడవ ఆకాశము" దేనిని సూచించున్నది ?

అది **మూడవ లోకము లేదా ప్రపంచము యొక్క "ఆకాశము" లేదా "అదృశ్యమైన ఆత్మీయ పరిపాలనను"** సూచించుచున్నది. **"మొదటి ప్రపంచ"** ఆకాశము **"మొదటి ఆకాశము"** అనియు, **"రెండవ ప్రపంచ"** ఆకాశము, **"రెండవ ఆకాశము"** మరియు **"మూడవ ప్రపంచ"** ఆకాశము, **"మూడవ ఆకాశము"** అనియు పిలువబడుచున్నది.

ఇదియే **భూమిపై దేవుని యొక్క రాజ్యం** మరియు అపొ.పౌలు చూచిన **"దర్శనములో"** ఆ మహిమకరమైన కాలములోని కార్యములను చూచియున్నాడు.


మనమిప్పుడు **మొదటి ప్రపంచమును గూర్చి వివరముగా** చదువుకొందాం-




**2 పేతురు 3:6వ** వాక్యములో చదివిన **"మొదటి ప్రపంచము"** లేదా **"అప్పుడున్న లోకము"** యొక్క **కాలవ్యవధి** ఆదాము సృష్టి నుండి జలప్రళయము **ఆరంభ దినము** వరకుగా చెప్పబడుచున్నది. ఇది సరిగ్గా **1656** సంవత్సరములు గల కాలము.

( ఈ కాల గణాంకములను 22వ పాఠమున **"బైబిల్ కాల లెక్కలు"** అనే తరగతిలో **స్పష్టముగా** తెలుసుకొందాం)

‘A’ అనే అక్షరము మొదటి ప్రపంచ కాలమును సూచించును.




**మొదటి ప్రపంచము** యొక్క **అదృశ్యమైన** ఆత్మీయ పరిపాలన గూర్చి ఏమి చదువుకున్నాము.

క్రింది వాక్యమున చదువగలము.

**హెబ్రీ 2:5**

**“మనము మాటలాడుచున్న ఆ రాబోవు లోకమును ఆయన దూతలకు లోపరచలేదు.”**

ఈ వాక్యము ప్రకారముగా, దేవుడు ఇంతవరకుండిన రెండు లోకములను దేవదూతలకు(**పడిపోయిన దేవదూతలు**) లోపరచి ఈ భూమిమీద అధికారము చేయుటకు **అనుమతించియున్నాడని** అర్థమౌతుంది.

మొదటి లోకమును గూర్చిన ఒక విషయాన్ని చూద్దాం

**ఆదికాండము 6:3**

**“వారు ... నరమాత్రులైయున్నారు. అయినను వారి దినములు నూటయిరుబది యేండ్లగును.”**



**ఇది మనుష్యుని ఆయుష్కాలమును సూచించుచున్నదా ?**

మొదటి లోకమున మనుష్యుడు సగటున 850సం//లు లేదా దానికి పైగా కూడా జీవించియున్నాడు.

**(ఇది ఆదికాండము 5వ అధ్యాయములో ఆదాము వంశావళి గూర్చి మనము చదువవచ్చు)**

జలప్రళయమునకు తర్వాత కూడా మనుష్యులు అనేక సంవలు జీవించియున్నారు, క్రింది వాక్యమును చదువుకొందాం

**ఆదికాండము 11 :11,13,15**

**"షేము ఐదువంద యేండ్లు బ్రదికి..... అర్పక్షదు నాలుగువందలమూడేండ్లు బ్రదికి....షేలహు నాలుగువంద మూడేండ్లు బ్రదికి....."**

**రెండవ లోకములో** మనుష్యులు ఎన్నో తరాలుగా మూడువందల సంవలు కంటే అధికముగా బ్రదికిరని పై వాక్యము స్పష్టపరచుచున్నది.

**కాబట్టి ఆదికాండము 6:3వ** వాక్యము దేనిని సూచించుచున్నది?

ఇది **ఒక మనుష్యుని వ్యక్తిగత** ఆయుష్కాలమును సూచించుట లేదు కాని, **జలప్రళయము వరకు మిగిలి ఉన్న సంవత్సరాలను గూర్చి హెచ్చరించు ప్రవచన** వాక్యము.

కాబటి ఆ ప్రవచన వాక్యము చెప్పిన నాటికి, మొదటి ప్రపంచ కాలములో **మానవ జాతికి మిగిలియున్న "దినములు"**,


**"అయినను వారి దినములు నూటయిరుబది యేండ్లగును."**

కాబట్టి దేవుడు నోవహును పిలిచిన నాటి నుండి **120 సం//లే** మొదటి ప్రపంచము కొనసాగినది.

**ఆదికాండము 1:6**

**"మరియు దేవుడు – జలముల మధ్య నొక విశాలము కలిగి ఆ జలములను ఈ జలములను వేరుపరచును గాకని పలికెను."**

ఈ వాక్యము **"జలముల మధ్య నొక విశాలమును" మరియు "ఆ జలములను ఈ జలములను"** వేరుపరచే – ఒక ఆకాశమండలమును లేదా ఆకాశవలయమును గూర్చి తెలియజేస్తున్నది.




**దీనికర్థమేమి?**

భూమి మీద వేలాడవేయబడ్డ **పందిరి వంటి నీటి పొర** మరియు దేవుడు భూమిపై **ప్రత్యక్షముగా వచ్చు సూర్యకాంతి** నుండి మనిషిని రక్షించుటకు దానిని నిర్మించెను.

# పందిరి వంటి నీటి పొర




ఇది భూమి అంతటిని చుట్టూ వేయబడియున్నది !!

**ఇది అతి పెద్ద గొడుగులాంటి రక్షణ నీటి పొర.**

క్రింది వాక్యమున మనము ఈ విషయాన్ని చదువగలము-

**.2 పేతురు 3:5**

**"ఏలయనగా పూర్వము నుండి ఆకాశముండెననియు, నీళ్లలో నుండియు నీళ్ల వలనను సమకూర్చబడిన భూమియు దేవుని వాక్యము వలన కలిగెననియు ..."**

ఔను, నోవహు కాలమందు ఈ **నీటి పొర**(ఊటలుగా) విప్పబడి, పై నుండి భూమిమీదికి వర్షముగా కురిసెను.

**ఆదికాండము 7: 11 – "…. ఆకాశపు తూములు విప్పబడెను."**




**( మరియు భూమి చుట్టూ వలయము ఆకారములో నున్న అనేక నీటి పొరలు ఒక ప్లైవుడ్ బోర్డు వలె ఉన్నది. )** అది ఒకదాని తరువాత మరొకటి విప్పబడి 40 రాత్రులు 40 పగళ్ళు ఎడతెగక వర్షము, ఈ భూమిమీద వరదవలె కురిసెను.

**ఆ దృశ్యమును, ఆ ఉరుముల శబ్దమును ఊహించినప్పుడే అదెంతో భయంకరమైనదిగా యుండును !!**

ఈ మొదటి ప్రపంచములో గమనించదగిన మరొక విషయము–

**ఆదికాండము 2:17**

**"....నీవు వాటిని తినుదినమున నిశ్చయముగా చచ్చెదవు...."**



**ఇక్కడ ఆదాము ఆ ఫలము తినిన <u>దినమున</u> ఎందుకు చనిపోలేదు ?**

**ఆదికండము 3:5వ** వచనములో ఆదాము **930సం//లు** బ్రదికెనని అని చదువుచున్నాము.

**దీనికి గల కారణమేమి?**

దీనిని గూర్చి కొందరు క్రైస్తవులైతే "ఆత్మయందు" ఆదాము ఆనాడే చనిపోయెననియు, 930సం//కు తర్వాత అతని "శారీరకముగా" చనిపోయెనని తలంచుచున్నారు.

**ఇది నిజమా? వాక్యానూసరముగా ఉన్నదా?**

ఇక్కడ **దినము** అంటే మనుష్యులు వాడుకగా చెప్పే 24గం||ల "దినము" **కాదు** కాని, ఎక్కువ వ్యవధిగల కాలమును సూచించుచున్నది!

కాబటి **"దేవుడైన ప్రభువు"** ఈ మాటలను చెప్పుచున్నాడు !

**ఇక్కడ "దేవుడైన ప్రభువు" ఎవరు?**

మరియు దేవుడైన ప్రభువు అనగా మన **ప్రభువైన యేసుక్రీస్తు** మనిషిగా జన్మించడానికి **మునుపటి** రూపములో నున్న ఆయనను సూచించుచున్నది.

యేసుప్రభువు ఒక దినమును ఎలా లేక్కించునని క్రింది వాక్యము ద్వారా గ్రహించవచ్చును.

**2 పేతురు 3:8**

**"ప్రభువు దృష్టికి ఒక దినము వెయ్యి సంవత్సరములవలెను, వెయ్యి సంవత్సరములు ఒక దినము వలెను ఉన్నవి."**

**కాబట్టి మన ప్రభువైన యేసుక్రీస్తునకు ఒక దినము = 1000 సం//లు లేదా 365000 దినములు**

ఆ ప్రకారమైతే, మనుష్యులలో **ఎవరును** 1000 సం//లు లేదా దానికంటే ఎక్కువగా జీవించలేదని మనమెరుగుదము.



అంతేకాక ఎక్కువ వయస్సు గలవాడై మరణించిన **మెతూషెల** దినములన్నియు **969** ఏండ్లు ... **(ఆదికాం 5:27)**

ఈ మొదటి ప్రపంచములో గమనించదగిన మరొక విషయమును తెలుసుకుందాం-

**2 పేతురు 2:4**

**"దేవదూతలు పాపము చేసినప్పుడు దేవుడు వారిని విడిచిపెట్టక...."**

**ఈ దేవదూతలు ఎవరు ?**

**వీరు "పాపము" చేసిరని చెప్పబడినప్పుడు, వారు ఏ పాపమును చేశారు?**


ఇది అంతయు **మొదటి ప్రపంచములో** జరిగినది, దీనిని గూర్చి క్రింది వాక్యములో చదువుకొందాం-

**ఆదికాండము 6:1-4**

**"నరులు భూమిమీద విస్తరింప నారంభించిన తరువాత...... దేవుని కుమారులు నరుల కుమార్తెలు చక్కని(Beautiful) వారని చూచి వారందరిలో తమకు మనస్సుకు వచ్చిన స్త్రీలను వివాహము చేసికొనిరి...**



ఆ దినములలో నెఫీలులను వారు భూమి మీదనుండిరిబీ తరువాతను ఉండిరి.
దేవుని కుమారులు నరుల కుమార్తెలతో పోయినప్పుడు వారికి పిల్లలను కనిరి.
పూర్వ కాలమందు పేరు పొందిన శూరులు వీరే."



ఈ దేవుని కుమారులు (దేవదూతులు) మనుష్యులకు సహాయకులుగా ఉండునట్లు దేవునిచే అనుమతించబడినవారు, వీరు మనుష్య రూపము దాల్చి అలాగే ఉండునట్లు సాతానుచే **మోసగింపబడియుండవచ్చును,** వారు అందమైన స్త్రీలను వివాహము చేసుకొని క్రొత్త **విధమైన సంతతియగు నెఫీలులను** పిల్లలుగా కనిరి !!



**వీరు సగము మనుష్యులుగాను, సగము దూతలుగాను వుండిరి !!! రాక్షసులుగా పిలువబడుచున్నారు.**

ఈ **దేవదూతల సంతతి** పెరిగినప్పుడు భూమిమీద నున్న ప్రజల యందు ఆదిపత్యము చూపించి భూమిని పాడు చేసిరి.

వీరు మనుష్యులను పాపమార్గములో నడిపించుటకు ఎక్కువగా ప్రేరేపించిరి,

**ఆదికాండము 6:5**

"నరుల చెడు తనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి.."

మానవులకంటే **శూరులైన మరియు భ్రష్టులైన** ఈ "రాక్షస" గుంపు పెరిగిన కొద్దీ ప్రజలను క్రమేనా **దాసులుగా** చేసుకొనిరి.


కాబట్టి **దేవుడు తన ప్రేమ జ్ఞానము** ద్వారా లోకమును క్రమములోనికి తెచ్చుటకు, ఈ మొదటి లోకమును జలప్రళయము ద్వారా అంతముచేయుటకు తీర్మానించెను.

**ఒక వేగవంతమైన మరియు వేదన లేని అంతమే "మరణము", ఆ మరణము అనే ప్రక్రియ ద్వారా లోకమును క్రమములోనికి తెచ్చెను.**

ఈ దేవదూతలు ఏ విధమైన "పాపమును" చేశారు?

**యూదా 6**

**"తమ ప్రధానత్వమును నిలుపుకొనక, తమ నివాస స్థలమును విడిచిన దేవదూతలను..."**




ఔను, వారు తమ **"దేవదూతల ఆత్మీయ"** స్వభావమును విడిచి మనుష్యుల రూపములోకి మారి వారితో కూడి **దేవునికి చిత్తము** కాని ఆ **దేవదూతల ఆత్మీక మరియు మనుష్య స్వభాములను** కలిపి క్రొత్త సంతతిని కని అతిక్రమించారు.

అంతేకాక, జలప్రళయము యొక్క **నాశనము** నుండి నోవహు, అతని కుటుంబము **మాత్రము** రక్షింపబడెను.

**( ఆదికాండము 6: 17-18)**

**ఇందుకు గల కారణమును** క్రింది వాక్యము ద్వారా చదివి తెలుసుకొందాం-


**ఆదికాండము 6:9**

**"నోవహు వంశావళి ఇదే...నోవహు నీతిపరుడును తన తరములో నిందారహితుడునై యుండెను. నోవహు దేవునితో కూడ నడిచినవాడు."**

"తన తరములో నిందారహితుడునై యుండెను" అనగా నోవహు వంశావళి రక్తములో **దేవదూతల రక్తము** కలవనందున, అతడు నీతిపరుడనియు, నిందారహితుడనియు సాక్ష్యము పొందెను.

అతడును, అతని కుటుంబమును దూతల రక్తముతో కలువని పరిశుద్ధమైన మానవ సంతతిగా వుండిరి.

అంతేకాక నోవహు దేవునికి భయపడు దైవజనుడుగా వుండెను.



నోవహును గూర్చి మరొక కార్యమును చూద్దాం.

**2 పేతురు 2:5**

**"నీతిని ప్రకటించిన నోవహు..."**

**ఈ వాక్యమునకు అర్థమేమి ?**

**"భోదకుడు"** అనే మాట ప్రకారముగా, నోవహు ఇంటింటా వెళ్లి ప్రకటించియుండునా ?

**ప్రసంగం అనునది రెండు రకాలు-**

1. మన మాటతో ఇతరులకు బోదించుట మరియు
2. మన క్రియలద్వారా మాదిరిగా జీవించుట ద్వారా బోధించుట

**ఇక్కడ నోవహు రెండవ రకమైన పద్ధతి ద్వారా "నీతిని" ఆచరించియుండును !**
**ఎందుకంటే "క్రియలు మాటలు కంటే బలమైనవి" !**

# 26

ఈ మొదటి లోకములోని ప్రజల యెదుట ప్రత్యక్షముగా నోవహు దేవునియందు **విశ్వాసముంచి లోబడి** అతడు 120 సంవత్సరాలుగా నిర్మించిన **ఓడ అతి "గొప్ప బోధగా"** వుండెను **(ఆదికాండము 6:22).**



నోవహు ఈ ఓడను నిర్మించిన ఆరంభములో అతని కుటుంబికులకు మాత్రమే **తెలిసియుండును.** అయితే సమయము అయ్యేకొలది ఓడ పెద్దదిగా కట్టబడుతున్నప్పుడు **పొరుగువారు చూచియుందురు** మరియు ఇంకా పెద్దదిగా కట్టబడినప్పుడు **ఆ చుట్టుప్రక్క స్థలములో** నున్న ప్రజలు కూడా **చూచియుందురు.**

ఆ **ఓడను** పూర్తిగా **కట్టిముగించినప్పుడు అతి గొప్ప** ఆ ఓడ నేల మీద నిలిచియుండగా ఈ **లోకమంతయు చూచెను.**


నిశ్చయముగా చుట్టు ప్రక్కల ప్రజలు ఆ విషయాన్ని గూర్చి విచారించి యుందురు, రాబోవు వర్షమును మరియు జలప్రళయమును గూర్చి నోవహు చెప్పినప్పుడు **హేళన** చేసి యుందురు.

అయితే నోవహు  చివరివరకు(120 సం//లు) సొమ్మసిల్లక విశ్వాసముతో తన పనులను చేయుచుండెను.

**ఔను, నిజముగా "నీతిని ప్రకటించుటయే"...ఆయన యొక్క గొప్ప ప్రయాసమగును.**

**ఆదికాండము 6:15వ వచనము ప్రకారము అది ఎంత గొప్ప ఓడగా ఉన్నది !**

ఈ ఓడ 300 మూరులు (450 అడుగులు) **పొడవు**, 50 మూరులు (75 అడుగులు) **వెడల్పు**, 30 మూరలు (45 అడుగులు) **ఎత్తు** కలిగియుండెను.



ఇంత పెద్ద ఓడను నిర్మించుటను కొద్దిగా ఆలోచించి చూడండి. అది కూడా నేటి సాంకేతిక పరిజ్ఞానం మరియు యంత్రాలు లేకుండా చాలా ప్రాథమిక సాధనాలతో ఆ ఓడను చక్కగా నిర్మించి యున్నారు.

**ఇది ఇంచుమించు ఫుట్ బాల్ మైదానమునకు  ఒకటిన్నర రెట్లు పెద్దదిగా వుండెను !**

ఇదిలావుండగా, ఆది నుండి జలప్రళయము ఆరంభము వరకు భూమిమీద వర్షము కురియకుండెను.

**ఆదికాండడము 2:5,6**


**"ఏలయనగా దేవుడైన యెహోవా, భూమిమీద వాన కురిపించలేదు....**

అయితే ఆవిరి భూమినుండి లేచి నేల అంతటిని తడిపెను."

**అనగా మనష్యులకు వర్షమంటే ఏమిటో తెలియదు.**

అయితే **ఆవిరి** భూమినుండి లేచి నేల అంతటిని, చెట్లను తడిపెను.

నోవహు **"వర్షం"** గురించి వివరించినప్పుడు, అది కూడ భూమి అంతయు **వరదలు** ముంచివేయునని చెప్పినప్పుడు వారెవ్వరికి అర్థం కాలేదు !



**కాబట్టే ఇది వినగా వారు నోవహుకు మతి పోయిందని తలంచి హేళన చేసియుందురు.**

కాని ఇలాంటి పరిస్థితులలోను, నోవహు క్రియల రూపములో విశ్వాసము కనుపరిచెను !!


**అట్టి విశ్వాసముతో నోవహు మరియు అతని కుటుంబములోని ఏడుగురు మొదటి ప్రపంచమును నుండి రెండవ ప్రపంచమునకు కానిపోబడిరి.**

మరుసటి పాఠములో మనము నోవహును, అతని కుటుంబమును జలప్రళయమునకు **తర్వాత** కలుసుకొందాం. ఆ రెండవ ప్రపంచము ఏలాగు ఆరంభమైనదనియు, **ఎవరి** ద్వారా మరియు **ఎలా** మానవ జాతి మొదనదలైని ధ్యానించబోతున్నాము.

అంతవరకు నోవహును, అతని కుటుంబమును **ఓడలో** వదిలిపెడుదాం. భూమి నీటి వరదల ద్వారా **నిండియుండెను** మరియు **మొదటి ప్రపంచము** జలప్రళయము ద్వారా నాశనము పొందెను.

## ఆమెన్






For Private Circulation Only

NOT FOR SALE

For more Subjects contact: 9244208043, 9701462845. E-mail: selva_1874@yahoo.co.in